RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :01 సంచిక :03 పేజీలు : 6 మంగళవారం 27 మే 2025

## దెయ్యాలకు నాయకత్వం వహించిన కేసీఆర్ దేవుడా..?



మన సాక్షి గొంతుక డెస్క్ దెయ్యాలకు నాయకత్వం వహించిన కేసీఆర్ దేవుడు ఎలా అవుతాడని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కప్రశ్నించారు.దెయ్యాలను రాష్ట్ర పొలిమేరల నుంచి తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని ఆయన కూతురు కవిత చేసిన వ్యాఖ్యలను భట్టి గుర్తు చేశారు. కానీ రాష్ట్ర ప్రజలు ఎన్నికల ముందే ఈ దయ్యాలను వదిలించుకొని ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారన్న విషయాన్ని గమనించాలని చురకలంటించారు


## ప్రధాని మోదీపై పూలవర్షం




మన సాక్షి గొంతుక డెస్క్ ఆపరేషన్ సింధూర్ తర్వాత తొలిసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో పర్యటిస్తున్నారు. గుజరాత్‌లో రెండురోజుల పర్యటనలో భాగంగా.. ప్రధాని మోదీ వడోదరలో రోడ్‌షోతో పర్యటనను ప్రారంభించారు.త్రివర్ణపతాకాలతో ప్రధానికి వడోదర ప్రజలు ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. ప్రధాని మోదీకి నారీశక్తి స్వాగతం పలికింది.. మోదీకి 30వేల మంది మహిళలు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. కాగా.. గుజరాత్‌లోని వడోదరలో ప్రధాని మోదీ పాల్గొన్న సింధూర్ సమ్మాన్‌యాత్రలో కల్నల్ సోఫియా ఖురేషీ కుటుంబం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.సోఫియా ఖురేషీ- వడోదర చెందినవారు. ఆమె కుటుంబీకులు అక్కడే స్థిరపడ్డారు. ప్రధాని మోదీ వడోదరలోనే రోడ్‌షో చేయడంతో, ఖురేషీ కుటుంబసభ్యులు- రోడ్‌షోలో స్పెషల్‌గా కనిపించారు. మోదీపై కల్నల్ సోఫియా ఖురేషీ కుటుంబ సభ్యులు పూలవర్షం కురిపించారు..

## వైఎస్సార్ జిల్లా పేరు మార్పు

మన సాక్షి గొంతుక డెస్క్ వైఎస్సార్ జిల్లా పేరును మారుస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. వైఎస్సార్ కడప జిల్లా పేరును కడప జిల్లాగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వం జీఓలో పేర్కొంది. వైఎస్సార్ జిల్లాకు కడప పేరును కలపాలని గతంలోనే రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. కాగా 2010లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కడప జిల్లాకు వైఎస్సార్ కడప జిల్లాగా పేరు పెట్టిన విషయం తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు మీద ఆయన సొంత జిల్లాకు పేరు పెట్టారు. కానీ, ఇప్పుడు ఆ పేరును తొలగిస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.



## వన్ నేషన్-వన్ ఎలక్షన్ ఆచరణ సాధ్యమే




మన సాక్షి గొంతుక డెస్క్ వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇండియాకు ఉన్నా సామర్థ్యం రీత్యా వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఆచరణ సాధ్యమని తెలిపారు.ఈవీఎంఎలపై ఆరోపణలు అర్ధరహితం. 2019 లో అవే ఈవీఎంలతో వైసీపీ గెలిచింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూటమి గెలవబోతుంది. మోదీ దేశాన్ని ముందుకు తీసుకెళ్లే నాయకుడు అని పవన్ కళ్యాణ్ తెలిపారు.

## దేశానికే ఆదర్శంగా తెలంగాణ..

మన సాక్షి గొంతుక డెస్క్ సచివాలయంలో ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాన్స్ జెండర్లతో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సమావేశం అయ్యారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ట్రాన్స్ జెండర్లు అంటే సమాజంలో చిన్న చూపు ఉందన్నారు. కానీ దాన్ని అధిగమించి ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమ సత్తాను చాటారు.. ట్రాన్స్ జెండర్లకు అవకాశాలు కల్పిస్తే రాణిస్తామని ట్రాఫిక్ అసిస్టెంట్లు నిరూపించారు.. గత ఆరు నెలల్లో సకాలంలో విధులకు హాజరై తమ అంకిత భావాన్ని ప్రదర్శించారని తెలిపారు. ఎంతో క్లిష్టమైన ట్రాఫిక్ డ్యూటీని క్రమశిక్షణతో వహిస్తున్నారు.. ప్రతి ఒక్కరిలో సమర్థత ఉంటుందని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ట్రాన్స్ జెండర్లు గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను నియమించాం.. ఈ విషయాన్ని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ లోని ఉదయపూర్ లో నిర్వహించిన చింతన్ శివిర్ లో నేను ప్రత్యేకంగా ప్రస్తావించాను అని మంత్రి సీతక్క వెల్లడించారు.



## భీకరంగా కురిసిన వర్షం..



మన సాక్షి గొంతుక డెస్క్ దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో కుండపోతగా వర్షం కురుస్తోంది. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం ఉదయం 11 సమయానికి బీఎంసీ పరిధిలోని చాలా ప్రదేశాల్లో 200 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది.ముఖ్యంగా దక్షిణ ముంబయి వానల ప్రభావం తీవ్రంగా ఉంది. సోమవారం మధ్యాహ్నం ఐఎండీ ముంబయి, థానే, రాయగడ్, రత్నగిరి ప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ ప్రాంతాలతో పాటు వీటి పొరుగు జిల్లాల్లో కూడా అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. మంగళవారం ఉదయం వరకు ఈ హెచ్చరికలు అమల్లో ఉంటాయని పేర్కొంది.

మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక



# ఆపద అంటే నేనున్నా అంటున్న పోతుల రాములు యాదవ్



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం నిరుపేద కుటుంబాలకు గత కొన్ని సంవత్సరాలుగా అండగా నిలుస్తున్న సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పోతుల రాములు యాదవ్ మరో కుటుంబానికి అండగా నిలిచారు. బచ్చన్నపేట మండలం,పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన చొప్పరి మల్లమ్మ కుటుంబాని పోతులరాములు యాదవ్ పరామర్శించి, నేనున్నానని ధైర్యం నింపి ఆ కుటుంబానికి వెంటనే సహాయంగా 5000 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్నామని ఇంటికి వచ్చి పరామర్శించి ,మాకు సహాయంగా ఆర్థిక సహాయం అందించిన పోతుల రాములు యాదవ్ కు ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా బుడిగె రామచంద్రం, దత్తరపు లాజర్ నర్సింగ ఎల్లేష్, శ్రీపతి అనిల్ కుమార్, సొప్పరి సత్తయ్య, నీల పాపయ్య ,పిట్టల కేశవులు, పిట్టల సుగుణమ్మ, పేరమైన సోమయ్య, కిష్టయ్య ,ఉపేందర్ తీగుళ్ల బాబు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మారుతి నగర్‌లో బ్యాడ్మింటన్ టోర్నీకి హుళ్లూరిన చిన్నారులు




మన సాక్షి గొంతుక/మే 26:బడంగ్‌పేట్ మున్సిపాలిటీ 28వ డివిజన్‌లోని శ్రీ మారుతి నగర్ కాలనీలో వెంకట్ బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ ఇంటర్నల్ టోర్నమెంట్ శనివారం ఉదయంతో ఘనంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో 8 నుంచి 12 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు అందజేసే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్, కాలనీ అధ్యక్షుడు కర్ణకోట నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ కార్పొరేటర్ అర్జున్ మాట్లాడుతూ, "చిన్నతనం నుంచే క్రీడల్లో పాల్గొనడం వలన పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. భవిష్యత్‌లో రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులు ఇక్కడినుంచే ఎదగాలి. ప్రతి కాలనీలో ఇలాంటి శిక్షణా శిబిరాలు కొనసాగాలి" అని ఆకాంక్షించారు. కాలనీ అధ్యక్షుడు కర్ణకోట నరేష్ మాట్లాడుతూ, "శ్రీ మారుతి నగర్ నుంచి చిన్నారులు క్రీడా రంగంలో ముందుకు రావడం గర్వంగా ఉంది. ఇటువంటి కార్యక్రమాలకు కాలనీ సంఘం తరఫున ఎల్లప్పుడూ సహకారం అందిస్తాం" అని పేర్కొన్నారు. ఈ టోర్నీలో పి. ప్రసన్న, ఎన్. మేఘన విజేతలుగా నిలిచి బహుమతులు అందుకున్నారు. ఈ టోర్నమెంట్‌కు నీలం వెంకట్ మల్లా నేతృత్వంలోని కోచ్‌ల బృందం శిక్షణ అందించింది. కార్యక్రమంలో నీలం స్వరూప్, నీలం నిశాంత్ శివ, కిట్టు, మకట్ లాల్ తదితరులు పాల్గొన్నారు. చివరిగా, ఆటలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని, పిల్లల్లో క్రమశిక్షణ, పోటీ భావం, సహనంతో కూడిన వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని అతిథులు అభిప్రాయపడ్డారు.

# శ్రీ మరకత శివాలయ అమ్మవారికి బహుకరించిన హారం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్పల్లి మండలం పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో వెలసిన 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలోని అమ్మవారికి ఆలయ కమిటీ సోమవారం మూడు వరుసల హారాన్ని బహుకరించారు. కార్యక్రమంలో అంతర్జాతీయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు, ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, అర్చకుడు ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



## పద్మశ్రీ అవార్డు తీసుకుని వస్తున్న మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం చెబుతాం...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక మే 26 హైదరాబాద్ మే 31 న ఛలో వరంగల్ వెళ్దామని పద్మశ్రీ అవార్డు తీసుకొని డిల్లీ నుండి వరంగల్ కు విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగ గారికి ఘన స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున కదలిరండి అని పిలుపునిచ్చినరుద్రపోగు సురేష్ మాదిగఎం ఆర్ పి ఎస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు. భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న వరంగల్ నగరానికి ఢిల్లీ నుండి విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగకి ఘన స్వాగతం పలకడానికి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల శ్రేణులు జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ అన్నారు. ఈ రోజు ఆత్మకూరు మండల కేంద్రములో ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా రుద్రాపోగు సురేష్ మాదిగ హాజరై మాట్లాడారు. అదే రోజు వరంగల్ లో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మంద రాజు మాదిగ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ ,ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ ,ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ ,ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు మంద రవి మాదిగ ,సంగెం మహేందర్ మాదిగ ,బరుపట్ల కిరీటి మాదిగ ,ఎం ఆర్ పి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల గణేష్ మాదిగ ,మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేదలకు పట్టాలు ఇవ్వాలని ఫిర్యాదు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ పట్టణ కేంద్రంలోని 53/1 సర్వే నంబర్లో సంజయ్ నగర్,గుండ్లగడ్డ ధర్మకంచ,అంబేద్కర్ నగర్ రాజీవ్ నగర్ వార్డుల్లో నివసిస్తున్న పలువురు పేద కుటుంబాలకు భూమిపట్టాలు ఇవ్వాలని కోరుతూ ప్రజావాణిలో ఫిర్యాదుచేశారు. విద్య,పెళ్లిళ్లు,బ్యాంకు లోన్లకు రిజిస్ట్రేషన్అవసరం అని,పట్టాలు లేకపోవడంతో తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. కలెక్టర్ స్వయంగా కాలనీలను పరిశీలించి సమస్యనుపరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంతెన మణికుమార్,పండగ నరేష్,నల్ల వినోద్,మేకల సమ్మయ్య,వంశీ,కార్తీక్తదితరులు పాల్గొన్నారు.



## శంకర్‌పల్లి 13వ వార్డులో గల బీఫ్ షాపును తొలగించాలని మున్సిపల్ కమిషనర్ యోగేష్ కు కాలనీవాసుల వినతి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో గల బీఫ్ షాపును తొలగించాలని సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ యోగేష్ కు కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు విలేకరులతో మాట్లాడుతూ కాలనీలో ఉన్న బీఫ్ షాప్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళేబారాల వ్యర్థాలను తీయకుండా అక్కడే వదిలి వేయడం వల్ల ప్రజలు దుర్వాసనను భరించలేక పోతున్నారని పేర్కొన్నారు. కళేబరాల ఎముకలను కుక్కలు ఎక్కడపడితే అక్కడ ఇండ్ల ముందు వేసి వెళ్ళిపోతున్నాయని తెలియజేశారు. వెంటనే కాలనీ లోని ఇండ్ల మధ్య నుండి బీఫ్ షాపును వెంటనే తొలగించాలని ప్రజలు మున్సిపల్ కమిషనర్ ను కోరారు. మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు కాలనీవాసులు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్ ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులకు సంక్షేమ ఫలాలు అందేలా చూడాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గత రెండు దశాబ్దాలుగా తెలంగాణ ఉద్యమం ఆవశ్యకతను ప్రజల్లోకి తీసుకువెళ్లి అనేక రకాల ఉద్యమాలను నిర్వహించిన ఉద్యమకారుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ల వాగ్దానం చేసిన తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని లేదా డబల్ బెడ్ రూమ్,రాజీవ్ యువ వికాసం తో ఆర్థిక సాయం,గుర్తింపు కార్డులు జారీ చేసి 25 వేల పెన్షన్ అందించాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జనగామ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ ఉద్యమకారులు మహిళలు భాగస్వామ్యులై ఎలాంటి లాభంపేక్ష లేకుండా,విలువైన సమయాన్ని అందించి తెలంగాణ ఉద్యమం నడిపించి వారి ఉపాధి లేకుండా పూర్తిగా ఆర్థికంగా నష్టపోయారని,ఆర్థికంగా నష్టపోయిన కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జనగామ జిల్లా పక్షాన వేడుకుంటున్నాం అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగేలా,సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంతెనమణికుమార్,పెద్దోజు జగదీష్,సోమేశ్వర్,మద్దోజు గంగ భవాని,పండుగ నరేష్,దూసరి శివకృష్ణ,నల్ల వినోద్,గండి నాగరాజు,వంగ భీమ్ రాజ్,ముక్క స్వామి,ఉద్యమకారులు పాల్గొన్నారు.

# గుడ్డిమాల్కాపూర్‌లో రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌కు ఘన ప్రారంభం

మన సాక్షి గొంతుక /హైదరాబాద్ నగరంలోని గుడ్డిమాల్కాపూర్ డివిజన్‌లో నవ యువక్ గణేష్ మండప్ అసోసియేషన్ మరియు భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) సంయుక్త ఆధ్వర్యంలో 1వ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ 2025 ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని బీజేవైఎం గుడ్డిమాల్కాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకాష్ సమర్థవంతంగా సమన్వయం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ల మహేందర్, బీజేవైఎం జాతీయ కోశాధికారి సాయి ప్రసాద్ హాజరై రెజ్లింగ్ విజేతలకు ఛాంపియన్‌షిప్ ట్రోఫీలు అందజేశారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన యువ రెజ్లర్లను వారు అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ల మహేందర్ మాట్లాడుతూ, "యువత శారీరకంగా, మానసికంగా ధైర్యంగా ఎదగాలంటే క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి. బీజేపీ యువ మోర్చా ఎల్లప్పుడూ యువత కోసం పని చేస్తుంది. ఈ ఛాంపియన్‌షిప్ దీని సంకేతం." అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు యోగిరాజ్ సింగ్, తరుణ్ రెడ్డి, చంద్రశేఖర్, ఆకాష్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ ఛాంపియన్‌షిప్ ద్వారా రెజ్లింగ్‌కు ఆసక్తి ఉన్న యువతకు ఒక మంచి వేదిక ఏర్పడిందని, దీన్ని ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.





# కరాటే శిక్షణ ద్వారా పిల్లలు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటారు: రేవతి హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి కరాటే శిక్షణ ద్వారా పిల్లలు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటారని రేవతి హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ అన్నారు. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హైస్కూల్లో కరాటే సమ్మర్ క్యాంప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ కరాటే సమ్మర్ క్యాంప్ ద్వారా పిల్లలు వివిధ కరాటే నైపుణ్యాలను నేర్చుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ పావని, ఇన్చార్జ్ అర్చన, కరాటే మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# లినేరేడు పండ్లు తింటే షుగర్ దూరం: నిపుణులులి



లిమనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)లిప్రతి రోజు ఉదయాన్నే ఖాళీ కడుపుతో నేరేడు పండ్లు తింటే ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. నేరేడు పండ్లను తినడం వల్ల జ్ఞాపకశక్తి మెరుగవుతుంది. బ్లడ్ షుగర్ లెవెల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. వీటిలో ఉండే విటమిన్ సి వల్ల హిమోగ్లోబిన్ పెరుగుతుంది. బరువు నియంత్రణలో ఉంటుంది. అయితే నేరేడు పండ్లను అధికంగా తినడం వల్ల జ్వరం, గొంతు సమస్యలు వస్తాయి. శ్వాస సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు....

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

# ముగిసిన వేసవి శిక్షణ శిబిరం




మన సాక్షి గొంతుక న్యూస్/తరిగొప్పుల : స్థానిక ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపు వినూత్నమైన కార్యక్రమాలతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్ ఆధ్వర్యంలో మే 8 నుండి 26 వరకు15 రోజుల పాటు జరిగిన వేసవి శిబిరాల వినోద కార్యక్రమం సోమవారం ముగింపు సమావేశమును విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సమ్మర్ క్యాంపులో విద్యార్థులు వివిధ ప్రదర్శన కళలను నేర్చుకోవడంలో చాలా ఆనందంగా గడిపారు.ఈ వేసవి శిక్షణా శిబిరం సెలవులలో విద్యార్థుల జ్ఞాన సముపార్జనకు మరింత దోహదం చేస్తూ ఉత్సాహపరిచింది.ముగింపు రోజున శిబిరం యొక్క ఆనందం రెట్టింపు అయి,ఆనందంగా నేర్చుకుంటున్నందుకు వారిని ప్రతి ఒక్కరూ అభినందించారు.విద్యార్థులు తమ ప్రతిభను అందరి ముందు చాలా శ్రద్ధగా ప్రదర్శించారు.ఒరిగామి, సృజనాత్మకత,భాషా నైపుణ్యాలు, ధ్యానం,కరాటే,గణిత మూలాలు,యోగ,ఇండోర్ గేమ్స్, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ పాల్గొనేందుకు వేసవి శిబిరాలు దోహదం చేసాయని అన్నారు.శిబిరాన్ని వినియోగించుకుని వ్యక్తిగత నైపుణ్యాలు,క్రమశిక్షణ అలవర్చుకోవడం జరిగింది.విద్యార్థులు లక్ష్యాలను సాధించాలంటే క్రమబద్ధమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని పాఠశాలలోని అన్ని రకాల సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని,విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని,ఈ సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నామని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ప్రతిభ మరియు ఉత్సాహంతో నిండిన పిల్లలను చూసి ఉత్సాహంగా మరియు ఆనందించిన తల్లిదండ్రులందరి నుండి పాఠశాల ప్రోత్సాహకరమైన ప్రతిస్పందన మరియు ప్రశంసలను పొందింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గొపగొని సంధ్య,గునిగంటి యాదగిరి,బీమ్రెడ్డి రవీందర్ రెడ్డి,నాగపురి వీరస్వామి,యాటేల్లి విక్రాంత్,ఎర్రవల్లి ప్రదీప్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## కాటమోని సుదర్శన్ గౌడ్ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్లి) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జనప్రియ విలాస్‌లో నివాసం ఉండే స్వర్గీయ కాటమోని సుదర్శన్ గౌడ్ దశదిన కార్యక్రమం సోమవారం నాడు ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో లిమహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిలి పాల్గొని గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కార్యక్రమంలో సుర్ణకంటి అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ అంత్యక్రియలలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం దుబ్బచర్ల గ్రామ మాజీ సర్పంచ్ కీర్తిశేషులు నేనవత్.వెంకట్ రాములు నాయక్ స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు లిపి.సబితా ఇంద్రారెడ్డిలి దుబ్బచర్ల గ్రామం చేరుకుని వెంకట్ రాములు నాయక్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతిని తెలియ జేసీ అంతిమ యాత్రలో పాల్గొన్నారు..మహేశ్వరం మండల పి.ఎ.సి.ఎస్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా డి.సి.ఎం.ఎస్ డైరెక్టర్ మంచే.పాండు యాదవ్,పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్,మాజీ సర్పంచ్లు సిల్వా రెడ్డి,మంత్రి.రాజేష్,జాటోత్ మోతిలాల్ నాయక్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు...



## లిమంచి ఆలోచనలతో విశ్వ విజేతలుగా మారొచ్చు: కెఎల్ఆర్లి

### లిమానసిక, శారీరకంగా ధృఢంగా ఉండాలిలి.

### లిరావిర్యాల యోగా ఆశ్రమ విద్యార్థులకు కిచ్చెన్న పాఠాలులి




లిప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)లి రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం రావిరాల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశంలో ఉన్న యువతీయువకుల ఆలోచన విధానంలో మార్పులు వస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించడం పెద్ద కష్టమేమి కాదని లీడ్ ఇండియా, ట్రస్టు అధినేత, మాజీ లెక్చరర్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల శ్రీ గాయత్రి యోగా ఆశ్రమంలో రెండు రోజుల పాటు లిలీడిండియాప్రోగ్రాంలి నిర్వహించారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ, నైపుణ్యాలను వెలికి తీసేందుకు లీడ్ ఇండియా టీమ్ కృషి చేస్తోందని అన్నారు.సమాజం, తల్లిదండ్రులను గౌరవిస్తూ... వ్యక్తిగతంగా ఉన్నతంగా ఎలా బతకాలో శిక్షణలో పలు అంశాలపై శిక్షణ ఇస్తారు.ధైర్యసహసాలతో... గొప్ప ఆలోచనలు, ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో ముందుకెళ్తే విశ్వనాయకత్వం వహించే మార్పు వస్తుందని లక్ష్మారెడ్డి చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన చిన్నారులకు పలు అంశాలపై పాఠాలు చెప్పిన కిచ్చెన్నతో కలిసి కింద కూర్చుని ఫోటోలు దిగారు.ఈకార్యక్రమంలో యోగా ఆశ్రమ నిర్వాహకులు, లీడ్ ఇండియా టీమ్, కెఎల్ఆర్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# లిఇందిరమ్మ రాజ్యంలోనే...

# పేదోడికి న్యాయం జరుగుతుందిలి

### లిలబ్ధిదారులకు పట్టాలు అందజేసిన గ్రామ కమిటీ సభ్యులు బండరాజులి

### లిఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో.. ముగ్గు పోయించిన నాయకులులి



లిమన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్లి)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కందుకూరు మండలం కొలనుగూడ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలను గ్రామ కమిటీ సభ్యులు బండరాజు గ్రామ సెక్రటరీ శ్రీనివాస చారి , ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణాల ప్రొసీడింగ్స్ అందజేసి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు బండ రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు వి, చంద్రశేఖర్ యాదవ్, సీనియర్ నాయకులు బండ కృష్ణయ్య, ఆదార్ల బాలరాజు, శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు , లబ్ధిదారులు పాల్గొన్నారు.


# లిగల్లి క్రికెటర్ లే.... రేపటి ఢిల్లీ క్రికెటర్లులి

లినవతరం ప్రీమియర్ లీగ్ సీజన్5లి
లిక్రికెటర్లకు అండగా నవతరం యూత్లి ......
లిక్రికెటర్లను ప్రోత్సహించవలసిన బాధ్యత మనందరి పైన ఉందిలి




లిమనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్లి)రంగారెడ్డి జిల్లా నియోజకవర్గం మహేశ్వరం కందుకూర్ మండల కేంద్రంలో గల వైఎస్ఆర్ మినీస్టేడియం లో ఆదివారం సాయంత్రం నిర్వహించడం జరిగింది..మొదటి బహుమతి కింద శివ గౌడ్ ధోని టీమ్ కి సొడపు శేఖర్ గౌడ్ 30,000 లతో మరియు రెండవ బహుమతి తాళ్ల అఖిల్ సోను టీమ్ కి ఢిల్లీ కృష్ణ ముదిరాజ్ 17,000 రూపాయలు మరియు నిర్వాహకులు విజేతలకు మరియు రన్నర్సప్ కి షీల్డ్స్ మరియు మెడల్స్ అందజేయడం జరిగింది..ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ..నవతరం యూత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించి యువకుల్లో ఉత్సాహం నింపడం జరుగుతుంది అని అన్నారు.రాబోయే రోజుల్లో మండల కేంద్రం లో నవతరం యూత్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద కార్యక్రమాలు చేయడం జరుగుతుంది అని అన్నారు.నవతరం యూత్ అధ్యక్షుడు మంచన రాజశేఖర్ గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్పాన్సర్స్ సొడపు శేఖర్ గౌడ్,ఢిల్లీ కృష్ణ ముదిరాజ్,యూత్ మాజీ అధ్యక్షులు సొడపు వెంకటేష్ గౌడ్,తాళ్ల కార్తీక్,బొక్క దీక్షిత్ రెడ్డి,నిరంజన్,అజీజ్ ,వెంకటేష్,శివ గౌడ్,సోను,శ్రీనివాస్ గౌడ్ నాయకులు సంజీవ రెడ్డి,ఖదీర్,రవిందర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,నిర్వాహకులు మల్లేష్,వంశీ,ప్రశాంత్,మహేందర్,టిల్లు,నాగార్జున,శ్యామ్ బాబు,సల్మాన్,ముఖిం,బాషి,శ్రీధర్,శ్రవణ్,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# చేపూరు గ్రామ ప్రజలకు పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:సోమవారం రోజు గౌరవ నల్లగొండ ఎస్పీ సార్ ఆదేశానుసారం %ూూ% సిస్టంలో భాగంగా గుర్రంపోడు మండలంలోని చేపూరు గ్రామములో గుర్రంపాడు ఎస్సై పసుపులేటి మధు మరియు ఆ గ్రామ పోలీస్ అధికారి కానిస్టేబుల్ బెల్లి నాగరాజు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాల యొక్క ప్రాధాన్యతను మరియు గంజాయి తాగడం వల్ల జరిగే అనర్ధాల గురించి ప్రజలకు వివరించడం జరిగినది. అలాగే దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగినది. అలాగే ముఖ్యంగా గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న గ్రామ పోలీసు అధికారి దృష్టికి తీసుకురావాలని గుర్రంపోడు ఎస్సై మధు సూచించడం జరిగింది.

# మహేశ్వరం ఎసిపిగా నూతన బాధ్యతలు చేపట్టిన జానకి రెడ్డి




లిమన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)లి హైదరాబాద్:రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మహేశ్వరం జోన్‌కు కొత్త అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఎసిపి)గా జానకి రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.గతంలో సరూర్నగర్ సీఐగా సేవలందించిన ఆయన,తన సమర్థవంతమైన సేవలతో మంచి పేరును సంపాదించారు.జానకి రెడ్డి పోలీస్ విభాగంలో నిజాయితీకి ప్రతీకగా నిలుస్తూ, నిబంధనల ప్రకారం కట్టుబాటుతో విధులు నిర్వహించడంలో ఖ్యాతి పొందారు.లా అండ్ ఆర్డర్ నిర్వహణలో ఆయనకు ఉన్న అనుభవం, న్యాయపరమైన నిర్ణయాల్లో మేధావితనం, రాజకీయ ఒత్తిళ్లకు తలవంచకుండా విధుల నిర్వహణపై ఆయనకు ఉన్న కట్టుబాటు ఎంతో ప్రశంసనీయమని పలువురు ప్రజాప్రతినిధులు, సామాన్య ప్రజలు అభిప్రాయపడ్డారు.

# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ ఘనంగా ప్రారంభం



లిమనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)లి రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం నల్ల చెరువు తండా గూడెం మరియు మాణిక్యము గుడా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు లోకేశ్వర్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు వడ్డేమోని దావీదు,అర్చన నాయక్,ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మహిళలు, నిబంధనల ప్రకారం ఎంపికైన లబ్ధిదారులతో కలిసి భూమి పూజలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు నూతన ఆశలు చిగురించాయి.ఇండ్ల నిర్మాణం ద్వారా నిస్సహాయులకు నూతన జీవనాధారాన్ని కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.